జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
సోమవారం 17,మార్చి, 2025 www.prajajyothinews.com పేజీలు : 7

## మరిపెడ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం

**- చెత్త సేకరణ వాహనాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డా.రాంచంద్రు నాయక్**



**మరిపెడ,మార్చి16(ప్రజాజ్యోతి):** వ్యర్థాల నిర్వహణ కోసం మోహరించిన చెత్త సేకరణ వాహనాలను ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.రాంచంద్రు నాయక్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం ప్రారంభోత్సవానికి గుర్తుగా డా.రాంచంద్రు నాయక్ ట్రాక్టర్ ను స్వయంగా నడిపారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కార్యాలయంలో ఐదు చెత్త సేకరణ వాహనాలను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరిపెడ మున్సిపల్ పట్టణ కేంద్రం పరిశుభ్రంగా ఉండాలంటే తడి చెత్త,పొడి చెత్త ను వేరు చేసి ఇంటికి ముందుకొచ్చే చెత్త సేకరణ వాహనాల్లో వేయాలని అప్పుడే మన పట్టణం పరిశుభ్రంగా ఉంటుందని,అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి, మండల పట్టణ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి,మైనార్టీ నాయకులు అఫ్జల్, సయ్యద్ సర్వర్,యాకుబ్ పాషా, రవికాంత్,సురేష్ తదితరులు ఉన్నారు.





# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : సీఎం



- ఆర్థిక వనరులు పెంచి.. పేదలకు అండగా నిలుస్తాం
- సంక్షేమ పథకాల అమలులో రాజీ పడేదే లేదు
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, మార్చి 16 (ప్రజాజ్యోతి) :**

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం, జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని శివునిపల్లి వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రగతి బాట బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. గత పాలకులు అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చారన్నారు. వరంగల్ జిల్లాకు ఒక ప్రత్యేక స్థానం ఉందని, ఓరుగల్లుకు ఒక చరిత్ర ఉందని, అలాగే ఎందరో మహనీయుల పోరాటాల గడ్డ ఓరుగల్లు అని అన్నారు. హైదరాబాదుకు ధీటుగా రెండో నగరంగా వరంగల్ జిల్లాను అభివృద్ధి చేస్తామని, ఇప్పటికే రూ. 6500 కోట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి కేటాయించామని స్పష్టం చేశారు. ఈ మారుమూల ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గానికి ఇచ్చిన హామీ ప్రకారం రూ. 800 కోట్లను పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. అభివృద్దే లక్ష్యంగా ఈ ప్రభుత్వానికి ఆదర్శంగా నిలవాలన్నారు. వరంగల్ జిల్లాకు మామునూర్ విమానాశ్రయం, కాజీపేట రైల్వే కోచ్ ప్రత్యేక కృషి వల్ల వచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత కాంగ్రెస్ పాలనలో ఎన్నో అద్భుతమైన ప్రాజెక్టులు చేపట్టి, లక్షల ఎకరాలకు సాగు నీరు అందించామన్నారు. గత ప్రభుత్వం 8 లక్షల 29 వేల కోట్ల అప్పులు అప్పగించిందని, ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ కూడా ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. తెలంగాణ సాధనలో తొలి, మలి దశలో ఎన్నో ఆటుపోట్లు, అవమానాలతో రాష్ట్రసాధనకు అహర్నిశలు కృషి చేసిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్ సర్ తెలంగాణ జాతిపితలుగా నిలుస్తారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో వరంగల్ పాత్ర కీలకమని, అందుకే వరంగల్ అంటే తనకు ప్రత్యేక అభిమానమన్నారు. వరంగల్ ను హైదరాబాద్ కు పోటీపడేలా అభివృద్ధి చేస్తామన్నారు. రాంపూర్ డంపింగ్ యార్డు సమస్య త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం (1289) మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల మాఫీ కింద 92 కోట్ల 74 లక్షల చెక్కును పంపిణీ చేశారు. అలాగే బ్యాంకు లింకేజ్ కింద రూ. వంద కోట్ల చెక్కును మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు.



**ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన మంత్రులు, ప్రజాప్రతినిధులు :**

జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని శివునిపల్లి సభా ప్రాంగణం నుంచి ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమం వేదిక వద్దకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఒగ్గు కళాకారుల నృత్యంతో, బంజారా కళాకారుల థింసాతో, డప్పు వాయిద్యాల నడుమ ఘనంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి జ్యోతి ప్రజ్వలన గావించిన అనంతరం రాష్ట్ర గీతాలాపనలో పాల్గొని, సభనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ %డ% గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ఇన్చార్జి మంత్రి, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి, వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,



అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, వివిధ కార్పొరేషన్ ల ఛైర్మన్ లు, ప్రజాప్రతినిధులు, జిల్లా, పోలీసు అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీనేతల ముందస్తు అరెస్ట్



**తొర్రూరు, మార్చి 16(ప్రజాజ్యోతి):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటన నేపథ్యంలో ఆదివారం తొర్రూరు లో స్థానిక బీజేపీ నేతలను ముందస్తు అరెస్ట్ చేసి అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. బీజేపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్, మాజీ మండల అధ్యక్షుడు బొచ్చు సురేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ తదితరులు అరెస్టు అయిన వారిలో ఉన్నారు. ఈసందర్బంగా బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె కుమార్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు-66 మోసాలతో మోసపూరితంగా అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కారు పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది అని తెలిపారు. అబద్దాలు, మాయమాటలతో మోసాలతో ఎంతో కాలం ప్రజలను మభ్యపెట్టి పాలన కొనసాగలేదు అని తెలిపారు. కేసిఆర్ తరహాలో రేవంత్ రెడ్డి సర్కారు నియంతృత్వ ధోరణిలో వ్యవహరిస్తూ ప్రతిపక్షాలను అక్రమంగా అరెస్టు చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థ ను ఖూనీ చేస్తున్నాడని కేసిఆర్ కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుంద న్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు వరం కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్

**-ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్**



**మరిపెడ,మార్చి16(ప్రజాజ్యోతి)**
పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వరం లాంటివని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రు నాయక్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారంఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి 52 చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, మండల అధ్యక్షులు పెండ్లి రాఘవ వీరారెడ్డి, తహసిల్దార్ సైదులు, కేసముద్రం మార్కెట్ చైర్మన్ సుధాకర్, వైస్ చైర్మన్ ఐలమల్లు, శ్రీపాల్ రెడ్డి, మైనార్టీ నాయకులు అఫ్జల్, సయ్యద్ సర్వర్, యాకుబ్ పాషా, భాషిత్ ఖాన్, పాల్గొన్నారు.

## వివాహ వేడుకల..లో డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు



**సంగెం,మార్చి16(ప్రజాజ్యోతి):**
మండలంలోని గొల్లపల్లి మొండ్రాయి గ్రామల బీజేపీ నాయకులు కడుదురి శ్రీనివాస్ కూతురు, గొల్లపల్లి గ్రామనికి చెందిన బిజెపి నాయకులు దాసరి కుమార్ వాళ్ళ మేనకోడలు వివాహానికి ఆదివారం రోజున బీజేపీ పరకాల నియోజకవర్గ కాంటేస్ట్ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చంద్రమౌళి, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎం.డి రహమతుల్లా, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ బుట్టి కుమార్ పెండ్లి రమేష్, స్వామి, కాసాని నవీన్, పరికి స్వామి, కర్దూరి మణికంఠ, దాసరి నరేష్, అవనగంటి సతీష్, లక్క శ్రీనివాస్, వీరస్వామి, వినయ్, కూస కరుణాకర్, ఆకుల అనిల్, కాగితాల నరసింహచారి, దోమల రవి, తదితరులు పాల్గొన్నారు .

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్,జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మల దగ్ధం



**మహాముత్తారం,మార్చి 16. ప్రజాజ్యోతి**
అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏకవచనంతో సంబోధించడం పట్ల కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టి బొమ్మలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యం లో దగ్ధం చేశారు. అనంతరం పలువురు నాయకులు, మాట్లాడు తూ... మొన్న అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంటగలిపారని వారికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జగదీష్‌రెడ్డినీ వెంటనే అసెంబ్లీ నుంచి శాశ్వతంగా బర్తరఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంట్ల దేవేందర్ రెడ్డి, మాజీ జడ్పీటిసి లింగమళ్ల శారద దుర్గయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశిరాజ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అనుప వెంకటయ్య, మండల పార్టీ సెక్రెటరీ మోతుకూరు రవి, ప్రధాన కార్యదర్శి మేకల మల్లయ్య పలు గ్రామాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపుడిలో భూ అక్రమాలను అపాలి..!

**-గ్రామ అభివృద్ధి కమిటీ నాయకులు భయ్యాసోమయ్య**



**మరిపెడ,మార్చి16(ప్రజాజ్యోతి)**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో ప్రజలు, యువతీ యువకులు మన గ్రామ అభివృద్ధి కోసం ఎన్నుకున్న మాజీ సర్పంచ్ గ్రామాన్ని పరిరక్షించాల్సిన బాధ్యతను మరిచి, భూములను అక్రమంగా అమ్ముకునే కుట్రలో విలీనం అయ్యారని గ్రామ అభివృద్ధి కమిటీ నాయకులు బయ్యా సోమన్న అఆరోపించారు. అధివారం మరిపెడ మండల కేంద్రము లో స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాట్లు చేసిన విలేకర్ల సమావేశంలో బయ్యా సోమయ్య మాట్లాడుతూ 100 సంవత్సరాలుగా గిరిజనులు నివసిస్తున్న భూములను అమ్మడం న్యాయమా...? పాఠశాల భూమిని కబ్జా చేసి అమ్ముకున్నాడనీ, అమాయకపు గిరిజనులను బెదిరిస్తూ వారి భూములను ఎటువంటి కనికరం లేకుండా విక్రయిస్తున్నాడని విమర్శించారు. పట్నం నుంచి వచ్చి గ్రామాన్ని పుట్టినిల్లు అని చెప్పుకుంటూ, భూములను వ్యాపారం చేసుకోవడం ఎంతవరకు సమంజసం మాన్నారు...? ఈ పరిస్థితిని చూస్తుంటే, "గ్రామంలో ఖాళీగా ఉన్న భూములు, గుట్టలు, చెరువు లు అన్నీ మా తాత ముత్తాతలు ఇచ్చినవే.. అన్నట్లు ఈయన వ్యవహారం మారుతోందన్నారు. ప్రజల నమ్మ కాన్ని వమ్ము చేస్తూ, అభివృద్ధి పేరిట గ్రామానికి వెన్ను పోటు పొడవడం ఎంతవరకు న్యాయంమన్నారు. మేధావులు, యువతీ యువకుల్లారా.. మన గ్రామ భవి ష్యత్తును, మన పిల్లల ఆశయాలను ఆవిరైపోతున్నా యని అన్నారు. పిల్లలు ఆడుకునే స్థలాన్ని కూడా అమ్ము కునే వరకు దిగజారడం ఎంతవరకు కరెక్ట్ అని, మళ్లీ ఇప్పుడు ఇప్పుడెందుకు తిరిగొచ్చాడు? గ్రామాన్ని అభి వృద్ధి చేయడానికా, లేక తన ఆస్తులను కాపాడుకోవ డానికా? యువత ప్రజలు ఆలోచించాలని అని అన్నారు.

## నేడు గుడిసె వాసులతో ఐటిడిఏ వరకు పాదయాత్ర



**-పాల్గొననున్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**వాజేడు, మార్చి 16, ప్రజాజ్యోతి:**
ములుగు జిల్లా వాజేడు మండలకేంద్రం శివారులోని గుడిసె వాసులకు (గోదావరి ముంపు ప్రాంత ప్రజలకు) మంచినీళ్లు, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని, ఇంటి పన్నులు కట్టించుకొని ఇంటికి నెంబర్లు కేటాయించాలని గుడిసె వాసులు నేడు సోమవారం గుడిసెల ప్రాంతం నుండి ఏటూరునాగారం ఐటీడీఏ వరకు పాదయాత్ర చేసి ధర్నా నిర్వహించి అనంతరం ఐటీడీఏ పీఓ చిత్రమిశ్రా కు వినతిపత్రం ఇవ్వనున్నట్లు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు తెలిపారు. మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో మోడెం బాబురావు అధ్యక్షతన గుడిసె వాసులతో ఆదివారం జరిగిన సమావేశంలో కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ గత సంవత్సరంన్నర కాలంనుండి నివాసం ఉంటున్న పేదలకు సౌకర్యాలు కల్పించటంలో ప్రభుత్వం, అధికారులు విఫలం కావటంతో ప్రత్యక్ష పోరాటానికి గుడిసె వాసులు సిద్ధం అయ్యారని, దశల వారీగా పోరాటమే మార్గమని, అందులో భాగంగా నేడు గుడిసెల ప్రాంతం నుండి ఏటూరునాగారం ఐటీడీఏ వరకు పాదయాత్ర కొనసాగుతుందని, ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, పార్టీ జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ లు పాదయాత్రలో పాల్గొని గుడిసె వాసులకు శాంఫిభవం తెలిపి వారి పోరాటానికి మద్దతుగా ఐటీడీఏ వద్ద ధర్నాలో పాల్గొంటారని, కావున గుడిసె వాసులు, పార్టీ సభ్యులు, సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు జెజ్జరి దామోదర్, కారం రవీందర్, మోడెం అశోక్, దువ్వారి సాయి, కుర్సం ప్రవీణ్, గుడిసె వాసులు, తదితరలు పాల్గొన్నారు.

## కల్తీ మద్యాన్ని సరఫరా చేసిన ప్రధాన నిందితులను అరెస్టు చేసి శిక్షించాలి.

**-సామాజిక సేవ యూత్ అధ్యక్షుడు రత్నం లక్ష్మణ్**



**మహాముత్తారం మార్చి16 ప్రజాజ్యోతి**
మండలంలోని ఇటీవల జీరో మద్యాన్ని బెల్ట్ షాపులకు సరఫరా చేసిన ప్రధాన నిందితుల పేర్లను మీడియా ముందు ప్రకటించాలని యామన్ పల్లి సామాజిక సేవ యూత్ అధ్యక్షుడు రత్నం లక్ష్మణ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలో నడుస్తున్న ఓ వైన్ షాప్ వర్కర్లే మధ్యప్రదేశ్ నుండి మహాముత్తారం మండలానికి కల్తీ మద్యాన్ని సరఫరా చేసినట్లుగా ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. మారుమూల పల్లెల్లో అమాయకపు ఆదివాసి గిరిజనులను పట్టుకోవడం కంటే అసలైన నిందితులను పట్టుకున్నప్పుడే ఎక్సైజ్ శాఖ సరిగా పని చేస్తున్నట్లని తెలిపారు. మద్యం విచ్చలవిడిగా దొరకడం వల్లే యువత మద్యానికి ఆకర్షితులై తాగుబోతులుగా మారుతున్నారని అన్నారు. ఈ విషయాన్ని ప్రజలు మర్చిపోయారని అనుకోవద్దని పత్రిక ప్రకటనకే పరిమితం కాదని వారం రోజుల లోపల ప్రధాన నిందితులను రెస్ట్ చేసి శిక్షించకపోతే వైన్ షాపుల ముందు కచ్చితంగా ఆందోళన మరియు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని లక్ష్మణస్వామి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవ యూత్ ఉపాధ్యక్షుడు రాజారామ్, యూత్ సభ్యులు రఘు, తరుణ్, అంతర్గం లక్ష్మి రాజ్, రవికృష్ణ, శేఖర్, మంజునాథ్ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా దళితుడినే చేస్తా అన్న కేసీఆర్

**-దళితులనే ఫస్ట్ మోసగించిన కేసీఆర్ ప్రభుత్వం**

**-యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్**



**పర్వతగిరి, మార్చి 16 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా దళితుడినే చేస్తానని చెప్పిన కేసీఆర్, దళితుడిని ముఖ్య మంత్రి చేయకుండా వారినే ఫస్ట్ మోసం చేశారని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ అన్నారు. ఆనాటి స్టేషన్ ఘన్‌పూర్ శాసనసభ్యులు తాటికొండ రాజయ్య ని డిప్యూటీ సీఎం చేసి, కొద్ది రోజులలోనే ఆయన మీద ఏదో ఆరోపణలు వచ్చాయని తొలగించారు. ఇంతవరకు ఆ ఆరోపణల గురించి దళితులకు సమాధానమే చెప్పలేదు. ప్రభుత్వానికి నాయకుడు ముఖ్య మంత్రి అయితే, సభకు అధిపతి స్పీకర్ అవుతారు. అటు వంటి స్పీకర్ ని ఏక వచనంతో సంబోధించిన మాజీమంత్రి జగదీష్ రెడ్డి ని సభ నుండి సస్పెండ్ చేస్తే బిఆంఎస్ గగ్గోలు పెడుతుంది, ఆందోళనలు నిరసనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. స్పీకర్ పట్ల అమర్యాదగా, అగౌరవంగా మాట్లాడిన జగదీశ్ రెడ్డి ని మందలించాల్సింది పోయి కేటీఆర్ ఆయనకు వత్తాసు పలుకుతున్నారు. దళిత స్పీకర్ అయిన గడ్డం ప్రసాద్ ని అవమా నించి, తిరిగి మల్ల అంబేద్కర్ విగ్ర హం వద్ద ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలంటూ కేటీఆర్ అమరణ నిరాహార దీక్షకు పూను కుంటా అనడం హాస్యాస్పదంగా ఉంది. దళితులను, గిరిజనులను, మహిళలను, బీసీలను చిన్నచూపు చూడడం అవమానించడం బీ ఆర్ ఎస్ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ప్రజలు తిరస్కరించి ఫామ్ హౌస్?లో కూర్చోబెట్టినా కేటీఆర్‌కు, కేసిఆర్ కి ఇంకా అహంకారం తగ్గలేదు. సభలో ఏవిధంగా ఉండాలి, సభా వేదికపై ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా ఇలా చేస్తున్నారంటే ఇదంతా ఉద్దేశ్యపూర్వకంగానే చేస్తున్నారు. ఇదే బిఆర్ఎస్ గతంలో శాసనమండలి చైర్మన్ మీద కాగితాలు పడేసారని ఇద్దరు సభ్యులను తొలగించారు, బర్తరఫ్ చేశారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ఇటువంటి నిరసనలు చేయడం మంచిది కాదన్నారు.

# అనుచిత వ్యాఖ్యలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ తీసుకున్న నిర్ణయం సరైందే..

**-స్పీకర్ ని వేలెత్తి చూపి ప్రశ్నించే అధికారం ఎవరికి లేదు..**

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**పర్వతగిరి, మార్చి 16 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండలం గోపనపల్లి గ్రామంలో శ్రీ దూడల మల్లికార్జున స్వామి వారి ఆలయ శిలా మూర్తుల ధ్వజస్తంభ మహా ప్రతిష్ట శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక మాజీ సర్పంచ్ నాంపల్లి అశోక్ ఇంట్లో తేనీటి విందు స్వీకరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ నిండు సభలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై, బిఆర్ఎస్ ప్రభుత్వ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ తీసుకున్న నిర్ణయం సరైందేనని అన్నారు. కేవలం దొరల అండ చూసుకొని, అహంకారంతో ఆయన అలా మాట్లాడారు. ఇది మీ సభ కాదు అందరిదీ అని వేలు పెట్టి చూపిస్తూ దళితుడు అనే ఉద్దేశంతో కించపరిచాడని, దీనిని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించవలసిన అవసరం ఉందని చెప్పారు. స్పీకర్ దళితుడైనందునే, ప్రతిపక్ష నాయకుడైన కెసిఆర్ జీర్ణించుకోలేక, ఆ కుర్చీకి విలువ ఇవ్వలేక అసెంబ్లీకి రాకుండా ఉంటున్నా డని చెప్పారు. అలాగే వారి ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులకు సమాధానం చెప్పలేక సామాన్య ప్రజల నుండి మభ్యపెట్టి దోసుకున్న సొమ్ముకు సమాధానం చెప్పలేక అసెంబ్లీకి రాకుండ ఉంటున్నాడని తెలిపారు. కెసిఆర్ కు వారి పార్టీ నాయకులకు దళితులంటే చిన్నచూపు ఉందని గతంలో కూడా కరీంనగర్ కి చెందిన మంత్రి కొప్పుల ఈశ్వర్ ని కూడా నిండు సభలో అవమానపరిచిన విషయాన్ని దళిత జాతి మర్చిపోదని గుర్తు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ అసెంబ్లీకి వచ్చి తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను కూడ అరెస్టు చేయించిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీకి ఉందని, మళ్లీ అధికారంలోకి వస్తానని టిఆర్ఎస్ నాయకులు పగటి కలలు కంటున్నారని అది ఎండమావే అవుతుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు మాసాని సువర్ణ, ఉపాధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి, దేవస్థానం కమిటీ డైరెక్టర్లు బొట్ల వీరస్వామి, గోపనపల్లి మాజీ సర్పంచ్ నాంపల్లి విజయ అశోక్ దంపతులు పాల్గొన్నారు.

# బుక్కెడు నీళ్ల కోసం అల్లాడిపోతున్న గ్రామస్తులు...

**కోడకండ్ల రూరల్ ,మార్చి 16(ప్రజాజ్యోతి) :** దాహం దాహం అంటూ బుక్కెడు నీళ్ళ కోసం అల్లాడిపోతున్నారు గ్రామస్తులు. మండు వేసవిలో గొంతు తడుపుకోవడానికి నానా కష్టాలు పడుతున్నారు. మండలంలోని బోడోనికుంట తండా గ్రామ పంచయతీ పరిధిలో ఉన్న అమర్సింగ్ తండా గ్రామస్తుల గోసా ఇది. తండాలో కొన్ని చోట్ల సర్కార్ బోర్లు ఉన్నాయి కానీ ఆ బోరు బావి నీ కొందరు ఆక్రమించుకున్నారు. తమ సొంత మోటార్లు వేసుకొని నడిపించుకుంటున్నారు. కానీ ఈ విషయాన్ని ఎవ్వరూ పట్టించుకోవటం లేరని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాకు కొత్త బోరు మంజూరు చేసి గ్రామస్తుల త్రాగు నీటి కష్టాలు నుంచి కాపాడాలని ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, మండల నాయకులకు ఈ విషయం పై త్వరగా స్పందించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# ముదిరాజుల సమస్యలు పరిష్కరించాలి..

**-ముదిరాజ్ మహా సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చల్ల**



**మరిపెడ,మార్చి16(ప్రజాజ్యోతి)**

సహదేవ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని,చేప పిల్లల పంపిణీకి బదులు నగదు అందజేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేయాలని సూచించారు . వినతి అందించిన వారిలో రాష్ట్ర రాష్ట్ర ఉపాధ్యక్షులు నీలం దుర్గేష్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు చిల్లా సహాదేవ్,జిల్లా కార్యదర్సులు మారబోయిన రాంభద్రం,పంజా వెంకన్న ,పిట్టల ధనుంజయ్,ఏడరా బోయిన సూరయ్య,మండల అధ్యక్షులు బయ్యా ఉపేందర్,లింగాల పిచ్చయ్య,గంగా రాబోయిన శ్రీనివాస్,మారబోయిన లష్మినారాయణ, ఆంజనేయులు పాల్గొన్నారు.

# కొమ్మాల శ్రీ లక్ష్మినరసింహాస్వామిని దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్ ఆలయ ఈఓ



**సంగెం,గీసుగొండ,మార్చి16(ప్రజాజ్యోతి):** కొమ్మాల శ్రీ లక్ష్మినరసింహస్వామి జాతర మూడవ రోజు ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామీ వారిని దర్శించుకున్నారు. కాగా వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి కుటుంబ సమేతంగా విచ్చేసి దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఈఓ అద్దంకి నాగేశ్వరరావు కుటుంబ సమెంతంగా స్వామివారిని దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామాచార్యులు ,పణింద్రచార్యులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకలలో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి



**కొడకండ్ల రూరల్ ,మార్చి 16 (ప్రజాజ్యోతి) :** మండలంలోని రామేశ్వరం గ్రామంలోని పలు తండాలో జరిగిన వివాహ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదివారం పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీను నాయక్ తమ్ముడి వివాహానికి ఝాన్సీ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ సందర్భంగా పార్టీ నాయకులు కుటుంబ సభ్యులతో సన్నిహితంగా మెలిగి వారి ఆనందంలో భాగస్వామ్యాలయ్యారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**పర్వతగిరి, మార్చి 16 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన గుగులోత్ తార – వీరన్న నాయక్ కూతురు మధుప్రియ – నరేష్, జే ఆర్ ఆర్ గార్డెన్ లో బట్టుతండా మాజీ సర్పంచ్ బట్టు అమ్మీ ఈరన్న కుమారుడు రంజిత్ – స్నేహ ల వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పి ఎ సి యస్ ఛైర్మన్ మనోజ్ , మాజీ ఎంపిపి లూనావత్ కమల పంతులు, మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు రంగు కుమార్, గంధం బాలరాజు, నాగుల బాబు ,ఇస్లావత్ హరీష్ నాయకులు ,యూత్ సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగట్టుగుట్ట వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు



**హసన్ పర్తి, మార్చి16(ప్రజాజ్యోతి):** శ్రీ శ్రీ శ్రీ ఎర్రగట్టు గుట్ట వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. తొలుత ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే నాగరాజు ని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అరెల్లి లింగస్వామి, డైరెక్టర్లు మరియు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్ట్ లను ఖండించిన బి ఆర్ ఎస్ నాయకులు



**హసన్ పర్తి,మార్చి16(ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగామ జిల్లా పర్యటనను ఉద్దేశించి కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు కొమురయ్య, దామోదర్, జట్టి రాజేందరును ముందస్తు గా అరెస్ట్ చేసి కెయు పోలీస్ స్టేషన్ లో పెట్టారు. అరెస్ట్ విషయం తెలిసి బి ఆర్ స్ నాయకులు బండి రాజని కుమార్ తదితరులు స్టేషన్ కు వెళ్లి విద్యార్థి నాయకులను కలిసి పరామర్శించడం జరిగింది. 35

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



**హసన్ పర్తి, మార్చి16(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండల పరిధిలోని బైరాన్ పల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు క్యాతం రాజు కుమార్ తండ్రి క్యాతం మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు యూత్ కాంగ్రెస్ నాయకులు జట్టి యుగేందర్, రుద్రారపు అనిల్, రెమిడి నితిన్, ముల్కలపెల్లి రవికుమార్, జట్టి సుప్రవీన్, మంద రాజు, ఎగోళం రాకేష్ తోపాల్గొన్నారు.

## డిటిఎఫ్ గణపురం మండల శాఖ నూతన కమిటీ ఎన్నిక





**గణపురం మార్చి16(ప్రజాజ్యోతి):** గణపురం మండల డిటిఎఫ్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చేరాల రాంబాబు ఉపాధ్యక్షులు పాశికంటి సురేందర్ ఆడపు చంద్రకళ ముక్కెర సుమలత ప్రధాన కార్యదర్శి గా అలోతూ రాజు కార్యదర్శులుగా తిరుమల రెడ్డి, శివరాణి సురేష్ బాబు జువేరియా జిల్లా కౌన్సిలర్లు గా వెంకటేశ్వర చారి జయ, లక్ష్మారెడ్డి, కన్వీనర్ గా సదానందం, కందే సుస్మిత అనుషలు ఎన్నికయ్యారు.

# అధైర్యపడొద్దు అండగా ఉంటా..!

**-మృతిచెందిన కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**సంగెం,మార్చి16(ప్రజాజ్యోతి):** మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొల్కనూరి ఎల్లస్వామి తల్లి రామక్క కొద్దిరోజుల క్రితం మృతిచెందగా ఆదివారం రోజున పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రామక్క కుటుంబ సభ్యులను ఆదివారం రోజున వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆమె మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు

**కాట్రపల్లి గ్రామంలో:** మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, చింతిరెడ్డి బుచ్చిరెడ్డి తల్లి శామలమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల,గ్రామ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# ఏడవ రోజుకు చేరిన నిరసన దీక్షలు

**భీమదేవరపల్లి మార్చి16(ప్రజాజ్యోతి):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం అమలు తర్వాతే గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, ఉద్యోగా ఫలితాలు, నియామకాలు నిలుపుదల చెప్పట్టాలని డిమాండ్ తో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు భీమదేవరపల్లి మండల్ ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద నిరసన దీక్షలు చేపట్టి ఏడవ రోజుకు చేరాయి. మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుంటే సీఎం రేవంత్ రెడ్డి మాదిగలు రాజకీయంగా పతనం చేస్తారు అన్నారు. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రేణిగుంట్ల బిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయకుండా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, ఇతర



ఉద్యోగ నియామకాల పరీక్ష ఫలితాలు విడుదల చేస్తూ మాదిగల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని ఖండించారు. ఆగస్టు 1 నాడు అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీం కోర్టు వర్గీకరణ ఇచ్చిన తీర్పును ఒకవైపు స్వాగతిస్తునే, వర్గీకరణ చట్టం అమలు తర్వాతే ప్రభుత్వ ఉద్యోగాలు నియామకాలు చేపడుతామని, అలాగే అదే సమయంలో పాత నోటిఫికేషన్లకు ఆర్డినెన్సు తీసుకొచ్చి మాదిగలకు న్యాయం చేస్తామని చెప్పి, అదే సమయంలో డా. షమీం అక్తర్ ఆధ్వర్యంలో ఏక సభ్య కమిషన్ వేసి రిపోర్ట్ తెచ్చుకొని ఇంకా వర్గీకరణ చట్టాన్ని అమలు చెయ్యకుండా ప్రభుత్వ ఉద్యోగ ఫలితాలు విడుదల చెయ్యడమంటే ఈ రాష్ట్రంలో మాదిగలను లేకుండా చేసే కుట్రలు జరుగుతాయని తెలియచేయడం జరిగింది. మాదిగ ,మాదిగ ఉప కులాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాలలకు తొత్తుగా మారి షెడ్యూల్ కులాల వర్గీకరణ చేయడం లేదు కనుక మళ్లీ మాదిగ మాదిగ ఉపకులాలు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాం అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి మాదిగలకి ఇచ్చిన మాట నిలబెట్టుకోకుంటే మాదిగ మాదిగ ఉప కులాలు రాజకీయంగా నీ పతనం చేస్తారని హెచ్చరిస్తున్నాము అన్నారు. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్ల వెంకటస్వామి మాదిగ, రేణిగుంట్ల బిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు కదారి ప్రభాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగిళ్ల శ్రీకాంత్ మాదిగ ,నాగిళ్ల కుమార్ ,నాగిళ్ల రజినీకాంత్, తాళ్ల పెల్లి ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ స్పీకర్ నూ అవమానించడం సరైంది కాదు

**దళిత స్పీకర్ కాబట్టే ఏకవచనంతో మాట్లాడారు, కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు రేపాక రాజేందర్**

**మండల కేంద్రంలో కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి, దిష్టిబొమ్మల దగ్ధం**



**గణపురం మార్చి16(ప్రజాజ్యోతి):** అసెంబ్లీ స్పీకర్ నూ అవమానించడం సరైన పద్ధతి కాదనీ దళిత స్పీకర్ కాబట్టే ఏకవచనంతో మాట్లాడారని కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు రేపాక రాజేందర్ తీవ్రంగా విమర్శించారు. ఆదివారం కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గణపురం మండల కేంద్రంలో కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి, దిష్టిబొమ్మల దగ్ధం చేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీకి నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్. పి ఎస్ ఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్. మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా. బీసీ సెల్ మండల అధ్యక్షుడు మేడిపల్లి రాజు. రైతు విభాగం మండల అధ్యక్షుడు చింతిరెడ్డి సమ్మిరెడ్డి. మాజీ ఎంపీపీ రామేశ్వరరావు. మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివ శంకర్ గౌడ్. మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్. గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ. ధర్మ రావు పేట గ్రామ పంచాయతీ అధ్యక్షుడు జిలుపురపు సాయిలు. సీనియర్ నాయకులు దుర్గయ్య. మొగిలి శంకర్. బాబు యాదవ్. మామిండ్ల మల్లేష్ యాదవ్. ఎస్ కే జానీ. పరుష రవీం దర్. దూడపాక పున్నం. ఓడపెల్లి దేవేందర్. తక్కెళ్ళపల్లి దేవేందర్రావు. ఆలూరి మొగిలి. ఆకుల రవి. పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో మంత్రి పొన్నం

**భీమదేవరపల్లి మార్చి 16 ప్రజా జ్యోతి** ముల్కనూర్ లో పుట్టిన రోజు వేడుకకు హాజరై చిన్నారి ని ఆశీర్వదించిన మంత్రి పొన్నం ప్రభాకర్. హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో కాంగ్రెస్ నాయకులు గజ్జల శ్రీలత సురేష్ ల కుమారుడు వివిన్ పటేల్ పుట్టినరోజు వేడుకకు హాజరై ఆశీర్వదించడం జరిగింది. బిజెపి రాష్ట్ర నాయకులు జన్నపు రెడ్డి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిట్టంపెల్లి ఐలయ్య మాజీ ఎంపీపీ కోడూరి సరోజన,బొజ్జపురి అశోక్ ముఖర్జీ ,కొత్తకొండ ఆలయ చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా, సామాజిక సేవకురాలు కర్ర కంటి మంజులారెడ్డి, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్ , ప్రదీప్ రెడ్డి, రాజిరెడ్డి వెంకటేశ్వరరావు , మాడుగుల ఎజ్రా ,శ్రీపతి సంపత్, మాడుగుల సంపత్, కన్నెబోయిన కుమారస్వామి, నరేందర్ గౌడ్, జక్కుల అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# గౌడ కులస్థులకు అండగా ఉంటా..!

**-కంఠమహేశ్వర స్వామీ ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు**







**సంగెం,మార్చి16(ప్రజాజ్యోతి):** మండలంలోనే బీజేపీ పార్టీకి మెజారిటీ ఇచ్చిన గ్రామం ఎల్లుగర్ రంగంపేట గ్రామామని,మీ గ్రామంలోని అన్ని కులాలకు నేను ఎప్పటికి అండగా ఉండి రుణపడి ఉంటానని పరకాల నియోజకవర్గ బీజేపీ పార్టీ కాంటెస్టడ్ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు అన్నారు.ఆదివారం రోజున రంగంపేట గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామీ,శ్రీ ఎల్లమ్మ తల్లి గుడి పండుగకు బిజెపి పరకాల నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు విచ్చేసి కంటమహేశ్వర,ఎల్లమ్మ దేవతలను దర్శించుకున్నారు. అంతకు ముందు గౌడ సంఘం కుల పెద్దలు వడ్లకొండ వీరస్వామి,కలకొండ కొమురయ్య ఆధ్వర్యంలో కాళిప్రసాద్ రావు కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాళిప్రసాద్ రావు మాటాడుతూ..ఎల్లుగర్ రంగంపేట ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని దేవుని ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ధామేరుప్పుల చంద్రమౌళి (సి.ఎం) ,గ్రామ మాజీ ఎంపిటీసీ జనగాం శ్రీనివాస్,బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ బుట్టి కుమారస్వామి,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు శేషాద్రి,మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండి రహమతుల్లా,మాజీ ఉపసర్పంచ్ బోనాల కొమురయ్య,మండల రాజవీరు,మాజీ వార్డు మెంబర్ బెజ్జంకి కొమ్మాలు,మహిళా మోర్చా నాయకురాలు రెడ్డబోయిన సారమ్మ,ఓబిసి మోర్చా నాయకులు రంగరాజు కృష్ణ, యువమోర్చా నాయకులు అవనగంటి సతీష్,బూత్ అధ్యక్షులు పాణి, బాబు,ఓదెల శంకర్,దాసరి నరేష్, దాసరి కుమారస్వామి,కూస కరుణాకర్ సింగిరెడ్డి రమేష్,పరికి స్వామి, లక్క శ్రీనివాస్,యువ నాయకులు నంద్యాల సతీష్,సురేందర్,బెజ్జంకి రాజు, బిజెపి కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,కుల సంఘం పెద్దలు ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడికి గురికావద్దు

**- శ్రీ నేతాజీ పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య**

**- పాఠశాలలో ఘనంగా ఫేర్వెల్ వేడుకలు**



**గణపురం ప్రజాజ్యోతి మార్చి 16**

విద్యార్థులు పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడికి గురికావద్దని శ్రీ నేతాజీ పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య తెలిపారు. ఆదివారం మండలంలోని బస్వరాజు పల్లి గ్రామంలోని శ్రీ నేతాజీ పాఠశాలల్లో ఫేర్వెల్ డే వేడుకలను 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు అందజేశారు. ఏర్పాటు చేసిన సమావేశంలో కరస్పాండెంట్ సాంబయ్య మాట్లాడు తూ విద్యార్థులు భయంతో కాకుండా ఇష్టంతో చదివి నప్పుడు ఉన్నతమైన స్థానానికి చేరుకోగలుగుతారని తెలిపారు. ఇప్పటి వరకు చదివింది ఏమాత్రం వృధా కాదని పరీక్షల సమ యంలో ధైర్యంతో , ఆత్మవిశ్వాస ంతో పరీక్షలు రాస్తే విజయం మీదే అవుతుందని అన్నారు. పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడిని అధిగమించి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ , విశ్రాంతిని, మంచి ఆహారం తీసుకో వాలని సూచించారు. పరీక్షల్లో మంచి ఉత్తినను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు ,జిల్లాకు ,రాష్ట్రానికి మన దేశానికి సేవలు అందించే బాధ్యతగల భావి భారత పౌరులుగా ఎదగాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, పదవ తరగతి మరియు 9వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## ముస్లిం సామాజిక వర్గానికి మంత్రి పదవి కేటాయించాలి

**-రాష్ట్ర ముస్లిం హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి మహమ్మద్ తాజుద్దీన్**



**పరకాల మార్చి 16 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సామాజిక వర్గానికి మంత్రి పదవి కేటాయించా లని ,అర్హులైన వారికి నామినేటే్ పద వులు ఇవ్వాలని రాష్ట్ర ముస్లిం హక్కుల పోరాట సమితి ప్రధా న కార్యదర్శి మహమ్మద్ తాజుద్దీన్ ఆదివారం ఒక ప్రకట నలో తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ గత ప్రభు త్వం ముస్లింలకు ఎన్నో హామీలు ఇచ్చి నెరవేర్చలేదని అందు కే గత అ సెంబ్లీ ఎన్నికల్లో గద్దె ధించి ప్రజలు తగిన గుణపా ఠం చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ముస్లింలకు ఒక కంచుకోట ,కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లింలకు సామాజిక, ఆర్థిక ,రాజకీయ న్యాయం కలిగేలా ముస్లింలకు మంత్రి పద వితో పాటు అర్హులైన వారికి నామి నేట్ పదవులు కల్పించి ముస్లింల అభివృద్ధికి పాటుపడుతూ ప్రత్యేక బడ్జెట్ కేటా యించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి ముస్లింల అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు.

## వాల్మీకి,బోయ లను ఎస్టి లలో కలపపడం చట్ట విరుద్ధం

**- తుడందెబ్బ మండల అధ్యక్షుడు పూనెం సందీప్ కుమార్**



**కొత్తగూడ మార్చి 16 ప్రజా జ్యోతి**

కొత్తగూడ : ఇటీవల పార్లమెంట్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ గారు తెలం గాణ రాష్టం లో ఉన్న వాల్మీకి,బోయ కులస్థులను ఎస్టి జాబితలో చేర్చండని పార్లమెంట్ సమావేశం లో వాదించడం తో ఆదివాసీలు తీవ్ర అగ్రహానికి లోనవుతున్నారని "ఆదివాసీ హక్కుల పోరాట సమితి-తుడుం దెబ్బ" కొత్తగూడ మండల అధ్యక్షుడు పూనేం సందీప్ కుమార్ మండి పడ్డారు.గతం లో ఎస్టి జాబితాలో కాంగ్రెస్ ప్రభు త్వం కొన్ని కులాలను ఎస్టి జాబిత లో అక్రమంగా చేర్చి ఆదివాసీ లను అన్యాయం చేస్తుందని.గత తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లప్ప కమిషన్ పేరుతో ఇతర కులాలను ఎస్టి జాబితాలో కలపాలని ప్రయ త్నం చేసిందని అ ప్రయత్నన్ని ఆదివాసీలు తిప్పి కొట్టారని ఇప్పుడు బీజేపీ పార్లమెంట్ సభ్య రాలు డీకే అరుణ తన రాజకీయ లబ్ది కోసం వాల్మీకీ, బోయ కులా లను ఎస్టి లల్లో కలపాలని ప్రకట న చేయడం విడ్డురంగ ఉందని. ఇటువంటి ఆలోచనలు మానుకో వాలని రాజకీయ నాయ కులు తమ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఆదివాసీలను ఆగం చేస్తే భవిష్యత్తు లో ఆదివాసీలు తిరుగు బాటు చేయక తప్పదని హెచ్చరిం చారు. ఆదివాసీ లను కేవలం ఓటు హక్కు కొరకు మాత్రమే వాడుకుంటూ వారి హక్కులను , చట్టలను రిజర్వే షన్లల పై అన్ని రాజకీయ పార్టీలు మాట్లాడాలని అన్నారు.ఆదివాసీలను మోసం చేస్తే సహించేది లేదని ఆదివాసులు మొల్కొని ఏజెన్సీ లో రాజకీయ పార్టీలను బహిష్కరించే రోజులు తప్పక వస్తాయని అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



**సంగెం,మార్చి16(ప్రజాజ్యోతి):** మండలంలోని జాటోత్ తండా గ్రామానికి చెందిన బీఆరెస్ నాయకులు జాటోత్ రమ-బాసునాయక్ దంపతుల కుమారుడు నజీర్ నాయక్-మౌనిక ల విందు వేడుకలలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు సారంగపాణి,మాజీ జెడ్పిటీసీ సుదర్శన్ రెడ్డి,మాజీ ఎంపిపి కక్కర్ల సదానందం,మాజీ సొసైటీ చైర్మన్ సపావట్ కిషన్ నాయక్,మాజీ సర్పంచ్ శత్రునాయక్,నాయకులు ఉండిలా రాజు,రాజేందర్,యూత్ నాయకులు రాజేష్,తదితరులు ఉన్నారు.

## "రాజీవ్ యువ వికాసం" పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి..!

**-గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్**



**సంగెం,గీసుగొండ,మార్చి16(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిరుద్యోగ యువత కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలనీ గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిరుద్యోగ యువత పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగుల పాలిట పెద్దన్న పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఓబిఎంఎంఎస్ ఆన్లైన్ పోర్టర్లో రేపటినుండి ఏప్రిల్ 5 వరకు అప్లై చేసుకోవచ్చన్నారు. ఈ పథకం కింద ఎస్సీ,ఎస్టీ బీసీ తో పాటు మైనార్టీ నిరుద్యోగ యువతకు ప్రభుత్వం ? 3 లక్షల వరకు స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయనుందన్నారు. స్వయం ఉపాధి రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం 60% నుండి 80%శాతం వరకు రాయితీ కల్పిస్తుందని తెలిపారు. దాదాపు 5 లక్షల మందికి ?6000 కోట్ల ఖర్చుతో ఈ రుణాలను అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి నిరుద్యోగ యువత పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. నిరుద్యోగ యువత ప్రజా ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి అండగా నిలవాలని శ్రీనివాస్,విజ్ఞప్తి చేశారు.

## మండలంలో నూతన ఎంపీటీసీ స్థానం ఏర్పాటు చేయాలి

**-నేతకాని రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి తాటిపల్లి రాజబాబు నేత**

**మహాముత్తారం,మార్చి 16. ప్రజాజ్యోతి**

మండలంలోని కొత్త ముత్తారం పోలంపల్లి రెండు గ్రామాలను కలిపి నూతన ఎంపిటిసి స్థానాన్ని ఏర్పాటు చేయాలని నేతకాని రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి తాటిపల్లి రాజబాబు నేత అన్నారు. ఈ రెండు గ్రామాలలో దాదాపు 1500 పైచిలుకు ఓటు బ్యాంక్ ఉందని ఈ రెండు గ్రామాలకు కొన్ని దశాబ్దాలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎలాంటి రాజకీయ అవకాశం రాలేదని తెలిపారు. రాజకీయం అంత స్థాపం చుట్టే కొలువు అయిందని అధిక జనాభా కల్గిన నేతకని వాడ గానీ, పొలంపల్లి వాసులకి గానీ ఇప్పటికి ఎలాంటి రాజకీయ అవకాశాలు రాలేదని తెలిపారు. నూతన ఎంపీటీసీ స్థానం ఏర్పాటు అయితే అధిక జనాభా, ఓటింగ్ ఉన్న నేతకాని, గిరిజన కులాలకి రాజకీయ అవకాశాలు వస్తాయని ఆశ భావం వ్యక్తం చేశారు. దీనివల్ల నూతన నాయకత్వ తయారు అయి ప్రభుత్వ పథకాలు ప్రజలకి అందుతాయని తెలిపారు. దీనికి గ్రామ ప్రజలు అందరూ సహకరించాలి కోరారు. ఈ రెండు గ్రామాల ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టకి తీసుకుపోయే నాధుడే లేదని వాపోయారు. సామాజిక న్యాయమే లక్ష్యంగా పనిచేస్తున్న మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవ తీసుకొని మాకు ఎంపీటీసీ స్థానం ఏర్పాటు చేసి న్యాయం చేయవలసిందిగా వేడుకున్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో మంత్రి శ్రీధర్ బాబు నేతకానీ సామాజిక వర్గానికి న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు.

## కేటీఆర్,జగదీష్‌రెడ్డిలు బహుజన వ్యతిరేకులు

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్**



**టేకుమట్ల మార్చి 16 (ప్రజాజ్యోతి):**
అసెంబ్లీ సమావేసంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ ని ఏకవచనంతో సభ నీ సొంతం కాదు అంటూ మాట్లాడిస్పీకర్ స్థానాన్నిఅగౌరపరిచినసూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి శాసన సభ సభ్యత్వాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం టేకుమట్ల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మాజీ మంత్రులు కేటిఆర్,జగదీష్‌రెడ్డి ల దిష్టి బొమ్మల ను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ బహుజనుడు స్పీకర్ స్థానంలో ఉండడాన్ని కేసీఆర్ కంపని ఓర్వలేక పోతున్నారని స్పీకర్ స్థానాన్ని అగౌరపరిచిన జగదీష్ రెడ్డి మాట్లాడిన మాటలే నిదర్శనం గౌరవ ప్రధానమైన స్థానం స్పీకర్ స్థానం అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగపు స్థానమని ఆ స్థానాన్నెఅగౌరపరిచిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం మొదటి నుంచి కెసిఆర్ పార్టీ విధానమే బడుగు బలహీన వర్గాలను అవమాన పరుస్తూనే ఉన్నారని దళిత బహుజనులు అంటే ఇంతఅలుసాఎందుకింత అహంకార ంఅధికారం పోయినా దొరతనపు అహంకారం ఇంకా తగ్గలేదని అన్నారు.బడుగు బలహీన వర్గాలులేకు ండానే మీరు ఎమ్మెల్యేగా గెలిచారా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన జగదీశ్ రెడ్డికి శాసన సభను స్పీకర్ స్థానానికి గౌరవించాలని తెలియదా అనిప్రశ్నించారు.ఒక దళితుడు స్పీకర్ స్థానాల్లో కూర్చోవడం బిఆర్ఎస్ పార్టీకి ఇష్టం లేదని అన్నారు.2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నాయకుడిగా ఉన్న దళితుడైన బట్టి విక్రమార్కుని కూడా ఇలానేఅవమానపరిచారు.ప్రతిపక్షపాత్రలేకుండా కాంగ్రెస్ఎమ్మెల్యేలను టిడిపిఎమ్మెల్యేలను బిఆర్ఎస్ లో కలుపుకొనిప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేసిన గనుడు కేసీఆర్ కాదా అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేపట్టి కులగణన చేపడితే కనీసం సర్వేలో కూడా కేసీఆర్ కుటుంబం పాల్గొనలేదు అంటే వీళ్ళకు బీసీల పట్ల దళితులపట్ల ఎంత ప్రేమ ఉందో స్పష్టమవుతుందని అన్నారు.దళితు లుబడుగుబలహీనర్గాల పట్ల మీ వైకిరిని మార్చుకోక పోతే బిఆర్ఎస్ కేసీఆర్ కుటుంబాన్నితెలంగాణ సమాజం క్షమించదని మండలకాంగ్రెస్అధ్యక్షుడు సతీష్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి వైనాల రవీందర్. యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం, బొల్లికొండ రాజయ్య, మాదంకొమురయ్య, కనుమరుగుల సదయ్య, దాసరపుసదానంద. బండిరవి.ఎడ్లరమేష్. ఆడెపు సంపత్.లద్దునూరి ఐలయ్య. కొల్గూరిఅనిల్.కుమ్మరి రమాదేవి. పేరుమాండ్ల క్రాంతి.గొల్లపల్లి వెంకటేశ్వర్లు.గజ్జి రమేష్.పోల్ దాసరి రాజేశం.వంగ కుమార స్వామి.కూర వెంకట రాజిరెడ్డి .వంగనరేష్.ఏలబోయిన రాజేందర్.సోరుపాక సదానందం.కోరే చందు .నల్లబెల్లి మొండయ్య.దాసరి కుమార స్వామి.కురె ప్రభాకర్.దుర్గయ్య. నాగుల నరేందర్, ఇరవేణ అజయ్,బొ ండ్ల మహేష్,జంగిటి రాజు,భాషవెన రాజేందర్,కౌడ గాని అనిల్,పెసరు విఘ్నేష్,కూర అజయ్ సింహరెడ్డి.సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ చిలక రవి పాల్గొన్నారు. 15

## పిడిఎస్ బియ్యం పట్టివేత



**పరకాల మార్చి 16 ప్రజా జ్యోతి:**
అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్న 40 క్వింటన్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకొని అశోక్ లేలాండ్ వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం నడికూడ మండలంలోని చర్లపల్లి గ్రామంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా టీఎస్ 02 యుడి1338 గల అశోక్ లేలాండ్ వాహనంలో ఇద్దరు వ్యక్తులు అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు ప్రజల వద్ద నుండి కొనుగోలు చేసి వాహనంలో లోడు చేసుకొని ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్న క్రమంలో పోలీసు వాహనాన్ని గమనించి ఆ ఇద్దరు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా పోలీసు వారికి అనుమానం వచ్చి వెహికల్ ని తనిఖీ చేయగా అందులో 40 కింటన్ల పిడిఫ్ బియ్యం ఉన్నట్టుగా గుర్తించారు.వాటి విలువ లక్ష నాలుగు వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. అందులో ఉన్న ఇద్దరు నిందితులు తూర్పాటి శ్రీధర్, తూర్పాటి ఐలయ్య, అశోక్ లేలాండ్ వాహనాన్ని స్వాధీనపరచుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

# విద్య,వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

**పరకాల ,మార్చి 16 (ప్రజాజ్యోతి):**
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంద ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్ట ణం లో ని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో ఒక కోటి 43 లక్షల అభివృద్ధి నిధులతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ ప నులకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య ,వైద్యానికి అత్యధిక ప్రాధణ్యత ఇస్తుందని



,ఆధునిక వసులతో మెరుగైన వైద్యం అందించేందుకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద ఆరోగ్య భీమా కవరేజ్ అందించేందుకు సంవత్సరానికి 10 లక్షలు అందించడం గర్వకారణం అన్నారు. ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేరవేయటమే కాంగ్రెస్ ఏకైక లక్ష్యం అని అన్నారు .గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజల కు ఉపయోగపడే పథకం అందించ లేకపోవడం చాలా దారుణమని ఎద్దే వ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహి స్తే ఎంతటి వారికైనా తగిన చర్యలు



తప్పవని అన్నారు. అంకిత భావంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవ అందిం చాలని, పూర్తిస్థాయిలో వైద్యులు అందుబాటులో ఉండేందుకు కృషి చేయాలని అన్నారు . ఆస్పత్రి ఆవరణ పరిసర ప్రాంతాలను పరిశీలించి తగిన సూచనలను చేస్తూ ఆవరణ ంలో గుంతలు చేసిన మట్టిని తరలిం చిన దాన్ని గమనించి వైద్యుల ను అడిగి తెలుసుకుని వారిపై ఆగ్ర హం వ్యక్తం చేశారు. అంతేకాకుండా మట్టి తరలించిన కాంట్రాక్టర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి అప్పయ్య ,మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ ,ఆస్పత్రి వైద్యులు బాలకృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కోలుగూరి రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ నాయకులు సోద రామకృష్ణ ,పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, నాయకులు మడికొండ సంపత్ ,బొచ్చు అనంతరావు, మార్క రఘుపతి గౌడ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత స్పీకర్ ను అవమానపరిచిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని బర్త్ రఫ్ చేయాలి

**- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్**

**పరకాల, మార్చి 16 (ప్రజాజ్యోతి):**
దళిత స్పీకర్ ను అవమానపరిచిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని బర్త్ రఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక బస్టాండ్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. వారు మాట్లాడుతూ శనివారం జరిగిన శాసనసభ కార్యక్ర మంలో దళిత స్పీకర్ ను ఆ గౌరవ పరిచే విధంగా వాక్యాలు చేసిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొ మ్మను దహనం చేసి నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గత పది ఏండ్ల పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ంలో దళిత నాయకుడిని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి చేయని చరిత్ర టీఆర్ఎస్ దని అన్నారు. కులగనన ,ఎస్సీ వర్గీకర ణతో దళితులలో రాష్ట్ర ప్రభుత్వం పై పెరుగు తున్న ఆదరణ చూడలేక రాజ్యాంగ పదవి లో ఉన్న ఉన్న సభాపతిని కించపరిచే విధంగా మీ దొర అహంకా రాన్ని ప్రభు త్వంపై బురద జల్లడం నీచ సంస్కృతి అని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక దళిత బిడ్డను శాసనసభకు అధిపతి ని చేస్తే ఓర్వలేకనే మాట్లాడుతున్నారని ఇకనైనా మీ పద్ధతి మార్చుకోక పోతే దళిత సంఘాల చే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ సమన్వయ నాయకు లు సోదరా మకృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వర రావు, మాజీ కౌన్సిలర్ జయమ్మ ,చిన్నాల గోనాథ్, మడికొండ సంపత్ కుమార్ పాల్గొన్నారు.



## అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతులను నొక్కి ఉద్యమాన్ని ఆపలేరు...

**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్**




**పరకాల, మార్చి 16 (ప్రజాజ్యోతి):**
అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతులను నొక్కి ఉద్యమాన్ని ఆపలేరని ఎమ్మా ర్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ అన్నారు .ఆదివారం నాటికి ఏడవ రోజు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకు లు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం చేపడుతున్న ప్రభుత్వానికి కన్విప్పు కలగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను అడ్డుపెట్టు కొని ఎమ్మార్పీఎస్ నాయ కులను అక్రమ అరెస్టుల తో నిర్బంధించడం చాలా దుర్మార్గమైన చర్య అన్నా రు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేస్తున్న దీక్షకు ఇప్పట కే ప్రభుత్వం అధికారికంగా వర్గీకరణను చట్టబద్ధత కల్పించాలని లేనివక్షంలో రాబోవు రోజుల్లో ధర్నా రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎమ్మా ర్పీఎస్ నాయకులు, మాదిగ డప్పు కళాకారుల సంఘం నాయకులు ప్రమోద్ ,విజయ్,శివకుమార్,రాజు,భాస్కర్,విష్ణు,రమేష్,రంజిత్,రవి, పాల్గొన్నారు.

## విద్యార్థులు సామాజిక బాధ్యతలో భాగస్వాములు కావడం అభినందనీయం

**-శ్రీవాణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేవూరి భాస్కర్ రెడ్డి**



**పరకాల రూరల్, మార్చి బాధ్యతలు16(ప్రజాజ్యోతి):**
విద్యార్థులు సామాజిక బాధ్యతలో భాగస్వాములు కావడం చాలా అభినంద నీయమని శ్రీవాణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేగూరి భాస్కర్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీవాణి పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేగురి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ శ్రీవాణి పాఠశాలలో చదివి ఉన్నత రంగాల్లో, ఉన్నత స్థాయిలో స్థిరపడ్డ విద్యా ర్థులను చూస్తే చాలా గర్వంగా ఉందని అన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు పూర్వపు రోజులను గుర్తు చేసుకుంటూ విద్యార్థులందరూ తమ యొక్కభాగోద్వాల ను, కష్టసుఖాలను ఒకరికొకరు మాట్లాడుకుంటూ వారి అభిప్రాయాలను పంచుకోవడం జరిగిందని, అనారోగ్యంతో బాధపడుతున్న తోటి విద్యార్థి కి ఆర్థిక సహాయం అందజేశారు .అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేగురి భాస్కర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నల్లెల సతీష్, బిట్ల రాంబాబు, గౌ సోద్దిన్ ,రెండ్ల శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తోటి పూర్వ విద్యార్థులు తెలిపారు. 41